
# విజేత

## ముద్దంశెట్టి హనుమంతరావు



ఆ రహదారి బంగళా, వూరికి రెండు ఫర్లాంగుల దూరంలో వుంది. అక్కడి వాతావరణం నిశ్శబ్దంగా వుంటుంది.

అక్కడ చౌకీదారు గోవిందు. గత ఇరవై యేళ్ళనించీ అక్కడే వుంటున్నాడు.

మాజీ ఎమ్మెల్లే వరహాలరాజు ధర్మమాఅంటూ గోవిందుకి ఆ వుద్యోగం దొరికింది. ఇచ్చే జీతం, గొర్రెతోకలాంటిదే అయినా, బంగ్లా వెనుక భాగంలో అతనుండడానికి యేర్పరచిన ఇల్లు ఎంతో సౌకర్యంగా తోచిందతనికి. అక్కడికి వచ్చి,పోయే ఆఫీసర్లు, అప్పుడప్పుడూ వస్తూండే రాజకీయ నాయకులు, గోవిందుకి తృణమో, పణమో ముట్టజెప్తూ వుంటారు. ఆ టిప్పులే, యే యిబ్బంది లేకుండా అతడ్ని ఆదుకుంటున్నాయి. అటువంటి వుద్యోగాన్ని తనకిప్పించిన వరహాలరాజన్నా, అతని కుటుంబ సభ్యులన్నా, గోవిందుకి యెనలేని గౌరవం, పూజ్యభావం వున్నాయంటే ఆశ్చర్య పడాల్సిందేమీలేదు.

* * *

సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది. దూరంలో మోటారు సైకిలు శబ్దం విన్పించి గేటు దగ్గరకొచ్చాడు గోవిందు.

మోటారు సైకిలు రానే వచ్చింది. వచ్చినవాడు వరహాలరాజు సుపుత్రుడు, బుచ్చిబాబు.

"దండాలండీ సినబాబుగారు" సవినయంగా అన్నాడు, గోవిందు, రెండు చేతులూ జోడించి.

"బావున్నావా గోవిందూ" కుశల ప్రశ్నవేశాడు బుచ్చిబాబు.

"తవరి దయవల్ల బాగానే వున్నాము బాబు." నమ్రతగా జవాబిచ్చాడు గోవిందు. "రండి లోపలికి ." అంటూ గేటు తీశాడు.

"ఇప్పుడు కాదులే... ఇవ్వాళ యెవరూ లోపల లేరుకదూ."

"లేరు బాబూ! ఏం?"

"పట్నం నుంచి స్నేహితులొస్తున్నారోయ్. ఈ రాత్రికి మేం యిక్కడే వుండాలనుకొంటున్నాం. అందుకనే ముందుగా తెలుసుకుందామని వచ్చాను." అన్నాడు బుచ్చిబాబు.

గోవిందు, కాదనలేక పోయాడు.

"అట్టాగే రండిబాబు; తవరిని కాదంటానా"

"సరే వస్తానయితే..." తృప్తిగా మోటారు సైకిల్ని వెనక్కి తిప్పి సాగిపోయాడు, బుచ్చిబాబు.

గోవిందు, గేటు దగ్గరగా వేసుకుని, లోపలికి వచ్చేశాడు.

* * *

రాత్రి ఎనిమిదిన్నర దాటిందప్పుడే. గోవిందు చుట్ట కాల్చుకుంటూ బంగళా వీధి మెట్లమీద కూచున్నాడు. ఏదో మోటారు సైకిలు వస్తూండటం చూచి లేచి నుంచున్నాడు.

బుచ్చిబాబు మోటారు సైకిలు వచ్చి ఆగింది. గోవిందు గేటు తెరిచాడు. మోటారు సైకిలు లోపలికొచ్చింది. బుచ్చిబాబుతో పాటు స్నేహితులెవరూ రాలేదుగాని, ఓ స్నేహితురాలు మాత్రమే రావడం, గోవిందుని ఆశ్చర్యంలో ముంచింది. "స్నేహితులొస్తారని సెప్పారుబాబు ? ఏరీ ?" మెల్లగా ప్రశ్నించాడు, గోవిందు. ఈ సారి అతని మాటల్లో యెదుట వ్యక్తిపట్ల గౌరవం సన్నగిల్లినట్టయింది. కళ్ళల్లో యేహ్యభావం, కాస్తంత కోపం, యెర్రపారల్ని సృష్టించడం, బుచ్చిబాబు చూళ్లేదు.



గోవిందు ప్రశ్నకి, బుచ్చిబాబు తేలికగా ఓ చిరునవ్వు నవ్వేడు.

"స్నేహితులంటే అబ్బాయిలేనన్న మాటేమిటి? అమ్మాయిలు కూడా కావొచ్చు. సమయానుకూలంగా మనం అర్థాలు మార్చుకోవాలి. కదూ కవితా ?" తన వెంటనున్న అమ్మాయికేసి చిలిపిగా చూస్తూ అన్నాడు.

కవిత సమాధానం చెప్పలేదు. మొహం దించుకుంది. అక్కడే నిల్చోబెట్టి మాట్లాడ్డం, ఆమెకి యెబ్బెట్టుగాను, యిబ్బందిగాను తోచిందేమో మరి—మాట్లాడలేక పోయింది.

"సర్లే గోవిందూ; అవన్నీ తర్వాత మాట్లాడుకుందాం. ముందు తలుపు తెరువ్." అధికార పూర్వకంగా అన్నాడు బుచ్చిబాబు.

గోవిందు ఆలోచనల్లో పడ్డాడు. అతని మెదడు చురుగ్గా పన్జేసింది. అతడిలోని మానవత్వం మేల్కొంది. ఒక స్త్రీ—ఆమె ఎవరైనా కావొచ్చు. . ఆమె జీవితంతో చెలగాట మాడ్డానికి బుచ్చిబాబు పూనుకుంటున్నందుకు, అదీ—తాను చౌకీదారుగా వుంటున్న ఈ రహదారి బంగళాలో ఆ అన్యాయానికి తలపెడుతున్నందుకు, బుచ్చిబాబుపట్ల వల్లమాలిన జుగుప్స యేర్పడింది, గోవిందుకి. ఆమె బజారు మనిషే కావొచ్చు... గొప్పింటి బిడ్డే కావొచ్చు. ఏమైనా ఈ అన్యాయంలో తాను భాగస్వామి కాకూడదు. అంతేకాదు... ఒకసారి యిటువంటి అవకాశానికి తావిస్తే, యిదే అలవాటుగానూ మారిపోవచ్చు. పైగా యిక్కడ యే అఘాయిత్యం జరిగినా, తనకి పీకల మీదికొస్తుంది. ఇటీవల యిటువంటి సంఘటనలు యెన్ని వింటున్నాడు, తాను? బుచ్చిబాబు వరహాలరాజు గారబ్బాయే కావొచ్చు కాని, తన వుద్యోగ ధర్మానికి మచ్చరాకూడదు.... యిలా ఆలోచిస్తుంటే గోవిందులో కొత్త చైతన్యం రేకెత్తింది.

బుచ్చిబాబు మోటారు సైకిల్ని షెడ్డులోకి తీసుకుపోతుంటే కంగారుపడ్డాడు గోవిందు.

"ఆగండి సినబాబు గారు; దయసేసి తిరిగెళ్లిపొండి బాబూ; మరేవీఁ అనుకోకండి." ప్రాధేయ పూర్వకంగా అన్నాడు గోవిందు. ఆ మాటలనడానికి యెంతో ధైర్యం కూడదీసుకోవాల్సి వచ్చిందతనికి.

తన పక్కనే పిడుగు పడ్డట్లయ్యింది, బుచ్చిబాబుకి. స్థాణువైపోయాడు అతనికి క్షణం పాటు నోటమాట రాలేదు. తమ దయా దాక్షిణ్యాలపై జీవిస్తున్న గోవిందుకి యింత పొగరా ? తననే కాదంటాడా ? అదీ తన ప్రియురాలి సమక్షంలో తనకి తలవంపా?... కోపంతో వణికిపోయాడు బుచ్చిబాబు. మోటారు సైకిల్ని స్టాండువేసి నిలబెట్టి దగ్గరగా వచ్చాడు.

"గోవిందూ! ఏవిటి నీ పొగరు ? వొళ్ళు కొవ్వెక్కిందా ? నన్నే ఎదిరిస్తున్నావా ?" సుమారు గర్జించాడు, బుచ్చిబాబు.

"చమించండి బాబుగారు; యెదిరించనేదండీ; నా వుద్యోగానికి నాయం సెయ్యాలకదా బాబూ ! ఈ రోజు తమరొచ్చినారు. రేపు మరోరు రావచ్చు. ఇది అలవాటుగా మారిపోద్దని నా బయం బాబూ; రోజులు సూత్తంటే బాగాలేవు. ఎప్పుడేమవుద్దో తెలీదు. ఈ యిసయం పెద్దబాబుగారికి తెలిసినాదంటే, యింకేమన్నా వుందా ! పిల్లలు గలవాణ్ణి నాకే అపవాదూ రానివ్వకండి బాబూ;" రెండు చేతులు జోడించి, సవినయంగా అన్నాడు గోవిందు.

బుచ్చిబాబు ఉక్రోషం పరాకాష్ఠ నందుకుంది.

"రాస్కెల్! నువ్వు నాకు నీతులు చెప్పేవాడివట్రా?" గోవిందు చెంప ఛెళ్ళుమంది.

గోవిందు తల్చుకుంటే, తిరగబడి బుచ్చిబాబుని చిత్తుచేసేవాడే; కాని, తన వునికి తెలుసుకుని, రాతి బొమ్మె అయ్యాడు. చెంప తడుముకున్నాడు.

"పోన్లెండి బాబూ; తమరు కొట్టినందుకు నానేం బాధపడ్లేదు. తమరు సెయ్యిసేసుకున్నారని, నాన్న గారికే చెప్పను. కాని, తమరీ తప్పు తోవనించి తప్పుకోండి బాబూ; ఇటువంటి పనులు అచ్చిరావు."

బుచ్చిబాబు కోపం యెలా వున్నా, కవితకి అవమానంతోపాటు, గోవిందుమీద కసి యేర్పడింది. ఈ అణాకానీ వెధవ తమనిలా అవమానింతుతాడా అన్న కసి అది. "వీణ్ణి యేంచేసినా పాపంలేదు డియర్! పిట్టకొంచెం కూతఘనంగా వుంది. మన ఖర్మగాపోతే వీడిచేత చెప్పించుకోవడమా ?" అంది రుసరుసలాడుతూ.

అగ్నిమీద ఆజ్యం పోసినట్లుగా ఆ మాటలు బుచ్చిబాబుపై పనిచేశాయి. అతని ఆవేశం కట్టలు తెగి ప్రవహించింది.

"ఒరేయ్ గోవిందా .." అని మీదికి పోబోతున్నంతలో జీపు హారన్ దూరంలో విన్పించింది, బుచ్చిబాబుకి.

మంత్రముగ్ధుడిలా ఆగిపోయాడు. ఏదో జీపు వస్తూండటం చూశాడు. వుపేక్షించకుండా యాంత్రికంగా మోటారు సైకిలు మీద కూచుని స్టార్ట్ చేశాడు.

"వీడి పని తర్వాత పడ్తాను. నువ్వు కూచో డియర్..." అన్నాడు కంగారుగా.

కవిత వెనుక సీట్లో కూచుంది.

"ఒరేయ్ గోవిందూ ! నీ పొగరు తర్వాత అణుస్తా.." హుంకరిస్తూ, మోటారు సైకిల్ని జీపు వస్తున్న త్రోవ గాక మరోవేపు పోనిచ్చాడు బుచ్చిబాబు.

గోవిందు నవ్వుకున్నాడు తనలో తానే. తానో మంచిపని చేసిన తృప్తి అతనిలో నిండుకుంది.

అప్పుడే జీపు వచ్చి ఆగింది. అందులోంచి వరహాలరాజు, అసిస్టెంట్ ఇంజనీరు హయగ్రీవాచారి దిగారు. తాను నిజంగా అదృష్టవంతుడే ననుకున్నాడు గోవిందు. అదృష్టమే తన పక్షాన లేకపోతే, ఈ రోజు కొద్ది క్షణాలముందు వచ్చిన బుచ్చిబాబు, ఆ అమ్మాయి యిక్కడుంటే యేంజరిగి వుండేదో! ఒక్కసారి వూహించుకున్నాడు. అతనికి కళ్ళుతిరిగినట్టయ్యింది.

"దండాలు బాబయ్యా" వచ్చిన ఆ యిద్దర్నీ ఉద్దేశించి సవినయంగా అన్నాడు, గోవిందు.


"ఎవరైనా వున్నారేవిట్రా?" ప్రశ్నించాడు, వరహాలరాజు


"లేరుబాబూ; తమరు దయసెయ్యండి" సవినయంగా ఆహ్వానిస్తూ, పోయి తలుపులు తెరిచాడు గోవిందు.


వాళ్ళిద్దరూ లోపలికి నడిచారు

హయగ్రీవాచారి బాత్‌రూమ్‌కి వెళ్ళినతరుణంలో బుచ్చిబాబు వచ్చిన విషయాన్ని వివరంగా చెప్పాడు, గోవిందు వరహాలరాజుతో. ఎంతో ఆలోచించిన మీదటే, ఆ పని చేశాడు

వరహాలరాజు నిర్ఘాంత పోయాడు గోవిందుకేసి రెప్పవెయ్యకుండా క్షణంసేపు చూస్తూ వుండిపోయాడు. ఏవిటి తాను వింటున్నది? తన కొడుకు ఇలా మారిపోయాడా? వాడే గనక ఇప్పుడు తన ప్రియురాలితో యిక్కడ అగుపించివుంటే, హయ





# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## మాధవ పూజ - మానవ తృప్తి

భగవంతుని సృష్టి అంతా మానవుల సుఖ జీవనానికి ఉపయోగించేదే! మానవులు తృప్తి పడితే మాధవుడు తనకు పూజ చేసినట్లు సంతోషిస్తాడని గ్రహించాలి. అందువల్ల మానవుని తృప్తి భగవంతుని పూజతో సమానమే!

మహా భక్తుడైన ఒక గృహస్థుడు తాను ప్రాతఃకాల పూజ చెయ్యబోతూ కుమారుణ్ణి పిలిచి, ఒక రూపాయి చేతికిచ్చి "నాయనా! నేను స్నానం చేసి పూజకు కూర్చుంటాను. నువ్వు అంగడికి పోయి మంచి అరటిపళ్ళు యీ రూపాయికి తీసుకుని రా" అని చెప్పి పంపాడు. ఆ బాలుడు చాలా బుద్ధిమంతుడు. భగవద్భక్తితోపాటు తండ్రియందు చాలా భక్తి ఉన్నవాడు. ఆ పిల్లవాడు అంగడికి పోయి మేలైన అరటిపళ్ళు కొని ఇంటికి వస్తూవుండగా మార్గంలో ఒక చిన్నపిల్లవాడు, ఒక స్త్రీ కనబడ్డారు. వారు బాగా బక్కచిక్కి, ఆకలితో మిక్కిలి బాధపడుతున్నట్లు అతనికి తోచింది. అడుగు తీసి అడుగు పెట్టలేకపోతున్నారు. పళ్ళు తెస్తూవున్న వ్యక్తికి కొంత జాలి కలిగింది. అయినా, ఆలస్యమయిపోతుందేమో అని ఏమీ చెయ్యలేక ముందుకు పోసాగాడు. ఆ బాలుడు "బాబూ! ఒక పండియ్యండి" అని వెంట పడ్డాడు. ఆ బాలుణ్ణి వెనక్కు తీసుకురావాలని ఆ స్త్రీ — ఆ బాలుని తల్లి — వానివెంట పరిగెత్తి నేలపై పడిపోయింది. పిల్లవాడూ నేల కూల బడ్డాడు. అప్పుడా వ్యక్తి వెనక్కుతిరిగి, ఆ బాలుడికీ, వాని తల్లికీ రెండు పళ్ళు ఇచ్చాడు. వాళ్ళు ఆతురతతో వాటిని తింటూవుంటే మరికొన్ని పళ్ళు ఇచ్చాడు. క్రమంగా పళ్ళన్నీ అయిపోయాయి. వాళ్ళు తృప్తిపడి దారిప్రక్క వున్న ఒక చెట్టు క్రిందకు పోయి విశ్రాంతి తీసుకున్నారు.

ఉత్తచేతులతో కొడుకు తండ్రి దగ్గరకు వచ్చాడు. పూజలో కూర్చున్న తండ్రి "ఏవీ పళ్ళు?" అని ప్రశ్నార్థసూచకంగా చూడగా, అతడు జరిగినదంతా మెల్లగా చెప్పాడు. తండ్రి "నాయనా! మంచి పని చేశావు. ఆకలితో వున్న వాళ్ళని తృప్తిపరచడమే భగవత్సేవ! భగవత్పూజ. తనకు నైవేద్యం పెట్టకపోయినా; తన సృష్టిలోని మానవులు తృప్తిపడడమే దేవుడు కోరేది. ఆయనకు హృదయపూర్వకమైన ధ్యానమే చాలు" అన్నాడు. పుత్రుడు సత్ఫలాన్ని తెచ్చినందుకు ఆయన ఎంతో సంతోషించాడు.' ●

---

గ్రీవాచారి దృష్టిలో తన పరువు ప్రతిష్టలు యెంతగా దిగజారిపోను; వాణ్ణి జులాయి మనిషిగా ఆయన గుర్తిస్తే, యింక తనగౌరవం ఏముండేది? .. యిలా ఆలోచిస్తే అతనికి మతిపోయినట్టయ్యింది.

వరహాలరాజు అంత తీవ్రంగా యోచిస్తుంటే, ఒక పక్క గోవిందుకీ మతిపోయింది. భయం ఆవహించింది. కొడుకుని సమర్థించి, తనకే చీవాట్లు పెడతారేమోనని వాడి భయం. ఆతృతతో ఆయన కేసి చూశాడు, గోవిందు.

"గోవిందూ! నువ్వు చాలా మంచిపని చేశావురా: ఈరోజు నా పరువుప్రతిష్టల్ని కాపాడావు. వాడేదో వాగినందుకు, నిన్ను చెయ్యిచేసుకున్నందుకు, నేనెంతో విచారిస్తున్నాను. నువ్వేం అనుకోకు, నువ్వేం భయపడకు," అని వరహాలరాజు అంటుంటే గోవిందు హృదయం ఆనందంతో గంతులేసింది. వరహాలరాజుగారు యెంత దొడ్డ మనిషి; ఇటువంటి వ్యక్తులు యెంతమంది వుంటారు? అనుకున్నాడు.

"నానేం అనుకోవడంనేదు బాబుగారు, తమరికి సెప్పడం మంచిదని సెప్పినాను, అంతే"

"సర్లే! మావాడు ఈ పరిసరాలకి రాకుండా కట్టుదిట్టం చేస్తాలే. వాడిచేత నీకు క్షమాపణ చెప్పిస్తాను. అప్పుడుగాని వెధవకి బుద్ధిరాదు."

"ఛమాపణెందుకులెండి బాబుగారూ, తవరి కాళ్ళకింద బతుకుతున్నోడ్ని." కంగారుగా అన్నాడు గోవిందు.

"అయినా సరే, నువ్వూరుకోరా; పొరపాటు నయినా ఈ మాట ఎవ్వరితోనూ చెప్పకేం?"

"ఎంతమాట బాబుగారూ! యిటువంటి పొరపాటు యెప్పుడూ సెయ్యను బాబయ్యా!"

"ఇంక అవు, ఇంజనీరుగారు వస్తున్నారు."

### విజేత

అని టాపిక్ మార్చాడు, వరహాలరాజు.

గోవిందు అక్కణ్ణుంచి జారుకున్నాడు, మిగతా యేర్పాట్లు చెయ్యడానికి.

* * *

మరునాడు వుదయం పదిగంటలు కావస్తోంది. గోవిందు పక్కాల మీది దుప్పట్లు దులిపి వేస్తున్నాడు.

"ఏంరా గోవిందూ ఏంచేస్తున్నావ్?" అంటూ లోపలికి వచ్చాడు వరహాలరాజు. అతని వెంట బుచ్చిబాబు కూడా వున్నాడు.

"తవరా బాబుగారూ; కూసోండి" అంటూ కుర్చీలు తెచ్చి వేశాడు, గోవిందు. "కూసోండి సిన బాబూ.." బుచ్చిబాబుని వుద్దేశించి అన్నాడు.

బుచ్చిబాబు మొహంలో కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు. చాలా యిబ్బందిగానే కూచున్నాడు.

"వూ... చెప్పరా క్షమించమని..." అన్నాడు, వరహాలరాజు కొడుకుని వుద్దేశించి.

గోవిందుకి విషయం అర్థమై పోయింది. కంగారుపడిపోయారు.

"వద్దు బాబుగారూ; నామీదొట్టు. ఏదో సిన బాబుగారు సిన్నతనంకొద్దీ కొట్టారు. పోన్లెండి బాబయ్యా," అన్నాడు గోవిందు.

అయినా, వరహాలరాజు వూరుకోలేదు. "నువ్వూరుకో గోవిందూ! చేసిన తప్పు సరిదిద్దుకోవాలంటే క్షమాపణ చెప్పుకోవడం చాలా అవసరం. వూ... చెప్పరా..." కొడుక్కేసి తీక్ష్ణంగా చూస్తూ అన్నాడు.

బుచ్చిబాబుకి వేరే మార్గం లేకపోయింది. గుటకలు మింగడం ప్రారంభించాడు.

"తప్పయ్యింది క్షమించు గోవిందూ!" అన్నాడు మొహం దించుకునే.

"సాల్లే బాబూ; నాకే సిగ్గేత్తంది." రెండు చేతులూ జోడించి వినయపూర్వకంగా అన్నాడు, గోవిందు యెంతో బాధపడుతూ.

"ఆ సిగ్గు వీడికుండాలిరా గోవిందూ! చదువుకోగానే సంబరం కాదు, సంస్కారం అలవడాలి. వస్తామరి," అంటూ కదిలాడు వరహాలరాజు. బుచ్చిబాబు తండ్రి వెంట నడిచాడు.

గోవిందు మనసు చివుక్కుమంది. కాని, యేం చెయ్యగలడు? ఎంతవద్దని తాను మొరపెట్టుకున్నా క్షమాపణ చెప్పించడానికే నిర్ణయం తీసుకున్న పెద్ద బాబుగార్ని యెవరాపగలరు? ఆయనలాంటి వ్యక్తులు యేకొద్దిమంది వున్నా, తనలాంటి పేదోళ్ళ బతుకులకి యెప్పుడూ న్యాయమే వరిస్తుంది. కాని, అటువంటి వ్యక్తులు యెంతమంది వున్నారని...? భారంగా నిట్టూర్పు విడుస్తూ తనలోతానే అనుకున్నాడు గోవిందు.

* * *

ఆరోజు మంచీ బుచ్చిబాబు ఆ రహదారి బంగళాకి రానేలేదు. అంతేకాదు—అతని ప్రవర్తనలోనే యెంతో మార్పువచ్చింది. గోవిందు యెక్కడ కనిపించినా యెంతో ఆప్యాయంగా పలుకరిస్తాడు. జులాయి తిరుగుళ్ళు అతనిలో అంతరించాయని అందరూ చెప్పుకుంటుంటే, ఆ మార్పులో తనకీ భాగం వుందని, గోవిందు అమితంగా మురిసి పోతూ వుంటాడు. ఆరోజే గనక తానలా ప్రవర్తించి వుండకపోతే బుచ్చిబాబు బ్రతుకే మరోలా వుండే దేమోనని తృప్తిగా అనుకుంటాడు, గోవిందు. అది ఒక విధంగా తన విజయమేనని భావించాడంటే అతిశయోక్తి కాదేమో!? ★